# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

తేదీ: మార్చి 6, 2014

## బీజేపి జాతీయ సంవాద్ధాత శ్రీమతి మీనాక్షి లేఖి గారి పత్రికా ప్రకటన

### ఆప్ యొక్క పాపాలు

1. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క కుయుక్తుల విభాగం యొక్క సరికొత్త కిరాయి గూండాలే ఆమ్మ్ ఆద్మీ పార్టీ (ఆప్). గుజరాత్ లో ఖేజ్రివాల్ తో జరిగిన చిన్న విషయాన్ని ఎంత పెద్దదిగా చిత్రీకరించారు అంటే దేశం శాంతిభద్రతలు మీద దాని ప్రభావము ఉంటున్నట్టు చూపించారు. ఎందుకు? ఎందుకంటే ప్రతిసారి కుంబ కోణం వెలువడినప్పుడల్లా దాని నుండి ప్రజల దృష్టిని మరలించుట కొరకు కాంగ్రెస్ ఇలాంటి సంఘటనలను సృష్టించే దురలవాటు ఉన్నది. ఆప్ వలన బీజేపికిగాని, మోడీకిగాని బెదురు లేదు. ఎటువంటి సందర్భము లోనూ అది కనీసము ఒక జాతీయ పార్టీ కూడా కాదు. వారి గురించిన అన్ని విషయాలు అందఖారములో ఉన్నాయి, ఆ పార్టీకి లభించే నిదులతో సహా. వారి ప్రముఖ సభ్యులు శీమతి సోనియా గాంధీ గారి రాజ్యాంగేతర ఎన్.జి.ఒ అయిన ఎన్.ఎ.సి. నించి వచ్చినవారే. వారి న్యాయ సలహాదారు వేర్పాటువాడి, ఇంకా దానిలోని చాలామంది సభ్యులు మన దేశములో ఉన్న రాష్ట్రాలతోనే యుద్ధం ప్రకటిస్తున్నారు. ఇదే అసలైన ఆప్. కాంగ్రెస్ వారి ర్యాలీకి హజరు అయ్యే వారి సంఖ్య చాల తక్కువగా ఉన్నదన్న విషయాన్నీ కప్పిపుచ్చడం కోసమే ఆప్ ను ఉసి కొలుపుచున్నది. రాబోయే నెలలలో వారి సంఖ్య చాల దిగజారుతుంది అనేందుకు ఇవే సంకేతాలు.
2. 2004 లో అద్వానిని పాట్నా డి.ఎం. ఆపినారు. అప్పుడు అద్వాని ఇలా అన్నారు : “నేను నా ప్రసంగాన్ని రాత్రిపది ఘంటలకన్నా ముందే ముగించి మర్యాదకి కట్టుపడి ఉంటాను.” అంతక మునుపు పాట్నాలో అక్టోబర్ నెలలో బాంబ్ పేలి అయిదు మంది ప్రాణాలు కోల్పోయారు, అప్పుడు బీజేపి ఎటువంటి విధ్వంసమునకు పాలుపడలేదు. మన దేశ న్యాయ వ్యవస్థపై గౌరవం ఉండబట్టే బీజేపి

ఉరుకున్నది. దానిని ఈ రోజు ఆప్ చేసిన నాటకంతో పోలిస్తే మేము న్యాయ వ్యవస్థను గౌరవించే వారము, అరాచకవాదులము కాదు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట అమలులో ఉన్నప్పుడు ఖేజ్రీవాల్ దానిని గౌరవించాలి. ఖేజ్రీవాల్ ని ఆపడం అనేది ఎన్నికల సంఘం యొక్క ఆదేశం అని గుర్తుంచుకోవలెను. మీరు ఈ దేశాన్ని ఒక లిబియా మరియు సిరియా లాగ చేద్దామని అనుకొంటున్నారా.

3. ఎన్నికలను ప్రకటించిన తరువాతనే ఎన్నికల ప్రచారనిర్వహణను పర్యవేక్షించే మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట అమలు లోనికి వస్తున్నది. పోలీస్ మరియు జిల్లా యంత్రాంగానికి రాజకీయ మరియు ఎన్నికల సంభందించిన విషయాలపై ఎలక్షన్ సంఘానికి జవాబు ఇవ్వవలసి ఉంటుంది. ఖేజ్రివల్ ను నిర్భంధించడము గాని అరెస్ట్ చేయడంగాని చేయలేదు. తనపై ఎటువంటి కేసు నమోదు కాలేదు. ఆయనను ఆపి ప్రచారం గురించి వివరించమని మరియు తన వాహన ప్రదర్శనకు అనుమతి పొందమని ఆపారు. చట్టం ప్రకారం పోలీసులు తమ భాద్యతను ఎందుకు నిర్వర్తించకూడదు? కేవలం ఆ ప్రశ్నింపబడిన వ్యక్తి ప్రత్యేక మాజీ  ఐ.ఆర్.ఎస్. అధికారి అయ్యినందువలననా. ఎన్నికల సంఘం తన అధికారులను ఆదాయపుశాఖతో సహా అన్ని విభాగాలనుంచి తీసుకుంటుంది. పైణ చెప్పిన న్యాయపరమైన విషయాలగురించి ఆ విభాగాలలో ఆయిన పని చేయకపోతే తెలిసి ఉండక పోవుచ్చు లేక తెలిసినా చౌకబారు ప్రచారము కోసము తెలియనట్టు కాంగ్రెస్ చే పోషింపబడే ఈ పార్టీ నటిస్తున్నదా?

4. ఒక స్వయం ప్రకటిత అరాచకవాది మరియు ఒక ఆరోపిత సి.ఐ.ఎ. ఏజెంట్ అరవింద్ ఖేజ్రీవాల్ తమ గురువుల ఆదేశాల ప్రకారమే అగస్టా వేస్ట్లాండు కుంబకోణము పై నుంచి ప్రజల దృష్టిని మరలించుట కొరకే ఈ విధముగా చేసారు.  12 వీ.వీ.ఐ.పీ. హెలికాప్టర్ల కొనుగోలుపై **రూ.** 3600 కోట్లకు సంభందించిన ఆగస్తా వేస్ట్లాండ్ కుంబకోణం నుంచి దృష్టి మరలించుట కొరకే ఈ నాటకమంతా. సి.బి.ఐ. ప్రధానమైన మధ్యవర్తుల గురించి ఆరాతీస్తున్నది, ఇది కాంగ్రెస్ అధినేత మరియు వారి కుటుంబ సభ్యుల యొక్క పాత్ర ఉన్నట్లు సంకేతాలు ఉన్నాయి. ఈ విషయంలో ఇది ఒక రోల్స్ రొయ్స్ లావాదేవి, ఒక లుత్యన్స్

కుంబకోణం, ఒక నేషనల్ హెరాల్డ్ కుంబకోణం, అగస్టా వేస్లాండ్ కుంబకోణం ఇలాంటివి చుట్టూత ఇంకా ఎన్ని వున్నాయో ఎవరికి తెలుసు.

5. అశ్విని బహిర్గతము చేసిన విషయంపై నుంచి దృష్టి మరలించుట కొరకే నిన్న ఆప్ ఈ నాటకమంతా ఆడిందా? ఈ కేసును ఉదయం 11 గంటలకు నమోద చేసారు. విలేఖరుల సమావేశం మధ్యాహ్నం రెండు గంటలకు జరిగినది. ప్రెస్ క్లబ్ లో సమావేశము అయిన విలేఖరులతో, అశ్విని కుమార్ ఆప్ కు సంబందించిన చాల విషయాలను వెల్లడించారు. అశ్విని కుమార్, ఆప్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు. ఆయినకి తన పార్టీ గురించి లేక పార్టీ నాయకత్వం పై కొన్ని సందేహాలు ఉన్నాయి. వాళ్ళ నాయకుడికి యు.ఎస్. సెంట్రల్ ఇంటెలిజన్స్ ఏజెన్సీ(సి.ఐ.ఎ.) తో సంబంధాలు ఉన్నాయా. 300 మంది నేషనల్ కౌన్సిల్ సభ్యులలో దాదాపు 50 మంది కొంతమంది అసంతృప్తితో మరియు కొంత మంది రాజీనామా చేసేందుకు తయారు అవుతున్నారు. 'సి.ఐ.ఎ., ఐ.ఎస్.ఐ., ఫోర్డ్ ఫౌండేషన్ మరియు విదేశీ నిధులు ఉన్న భారత్ ఎన్.జి.ఓ.లు మరియు వ్యక్తులు యొక్క దేశ విద్రోహ చర్యలు' అనే శీర్షికపై మార్చి 4వ తేదిన ఉపాధ్యాయ యొక్క ఇమెయిల్ (కట్టిరించని) ఈ విధముగా ఉన్నది:

6. గౌరవనీయులైన సర్, చాల భారత ఎన్.జి.ఒ. లు మరియు వ్యక్తులు ప్రత్యక్షంగానో లేక పరోక్షము గానో అమెరికన్ సి.ఐ.ఎ., పాకిస్తాన్ ఐ.ఎస్.ఐ., అమెరికా సంభందిత ఎన్.జి.ఒ. ఫోర్డ్ ఫౌండేషన్, ఎన్.జి.ఒ. ఆవాజ్ లాంటివి చాల దేశాలనుంచి కూడా నిధులు వస్తున్నాయి. ఫోర్డ్ ఫౌండేషన్ / విదేశీ నిధులు ఉన్న భారత ఎన్.జి.ఒ.లు మరియు వ్యక్తులు వేర్పాటువాదానికి అనుకూలులు, నక్సలైట్లకు, మావోయిస్ట్ లకు అనుకూలులు, ఆటంకవాద అనుకూలులు ప్రత్యక్షంగానో లేక పరోక్షము గానో దేశ విద్రోహ చర్యలలో పాలుపంచుకుంటున్నారు. ఈ ఫోర్డ్ ఫౌండేషన్ / విదేశీ నిధులు ఉన్న భారత్ ఎన్.జి.ఒ.లు మరియు వ్యక్తులు జాతి, తెగ, కులం, మతం పేరుతొ మనుషులని తరలిస్తూ మన దేశ ఐక్యతను బలహీన పరస్తున్నారు. చాల మంది ఫోర్డ్ ఫౌండేషన్ / విదేశీ నిధులు పొందుతున్న భారత్ ఎన్.జి.ఒ.లు, వ్యక్తులు, అమెరికన్ సి.ఐ.ఎ., పాకిస్తాన్ ఐ.ఎస్.ఐ. ల కుట్రలో భాగాముగానే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్నారు. ఈ ఫోర్డ్ ద్వారా నిధులు పొందే సమాజ సేవకులు మరియు వారి కుటుంభాలను మరియు ఫోర్డ్ సభ్యులను మరియు భారత్ దేశములో ఫోర్డ్ ఫౌండేషన్

లో 2000-2012 లో ఉన్న ప్రతినిధులను ప్రశ్నిస్తే ఈ వ్యూహాన్ని ఛేదించి నిజాన్ని బయట పెట్ట గలము.

7. ఆప్ యొక్క అంతర్గత లోక్పాల్ అడ్మిరల్ (పదవీవిరమణ) లక్ష్మీనారాయన్ రాందాస్ మరియు అతని కుటుంభ సభ్యులకు ఫోర్డ్ ఫౌండేషన్ తో సంబందాలు ఉన్నాయి. కవిత ఎన్.రాందాస్, అడ్మిరల్ రాందాస్ యొక్క పేద కూతురు దక్షిణ ఆసియాలో ఫోర్డ్ ఫౌండేషన్ కి అధిపతి. అడ్మిరల్ రాందాస్ గారి భార్య లీల రాందాస్ విశాఖ ఆధ్వర్యంలో ఉన్న కమిటీకి ప్రతినిధిగా ఉన్నది. రాందాస్ రామన్ మాగ్ససే అవార్డు గ్రహిత. ఖేజ్రివాల్ కు ఈ అవార్డు దొరకడము వెనుక ఈ కుటుంబము యొక్క పాత్ర కూడా ఉన్నది.
8. ఈ రాజకీయ పార్టీ యొక్క సిద్ధాంతాలకు మేము వ్యతిరేకం కాదు. దేశ విద్రోహతకు మాత్రమే మేము వ్యతిరేకం (కాశ్మీర్, బాట్ల, తౌకిర్, ఇష్రాత్, 26 జనవరి రిపబ్లిక్ డే ముందు చర్యలు, భయంకరమై నక్సలైట్లు ఆప్ లో చేరుతున్నారు) ప్రజలకు స్వతంత్ర అభిప్రాయం ఉండడం వారి హక్కు... వారు వారికి స్వతంత్ర అభిప్రాయాలు ఉన్నాయని నమ్ముతున్నారు. కాని లాటిలు, రాళ్ళతో వారు ఎటువంటి అభిప్రాయాలను వ్యక్త పరస్తున్నారు. వారు ప్రచారము చేసే సిద్ధాంతము అంతా ఒక భూటకమే, ఉత్త పొద్దుపోని మాటలె, వారి వద్ద ఖచ్చితముగా ప్రకటించడానికి ఏమి లేదు, కాశ్మీర్ మరియు నక్సలైట్ల పై వారికి ఉన్న దేశ విద్రోహ అభిప్రాయాలు తప్పించి. ఆప్ కు విరాళాలు ఇచ్చే వారినందరికి నాది ఒక ప్రశ్న- వారి చర్యలను చూసి మీరు సంతోషముగా ఉన్నారా – తిలక్ నగర్ ఎం.ఎల్.ఎ జర్నైయిల్ సింగ్ రాళ్ళూ రువ్వేటప్పుడు ఉన్న ఫోటోలు కూడా ఉన్నాయి – సిగ్గుచేటు.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైన్)**

*ఆఫీసు సెక్రటరి*